ఎవరికీ అంతుపట్టకుండా అందరి ప్రాణాలు హరిస్తున్న ఆ జబ్బేమిటి?

కె.ఆర్.కె. మోహన్ కథ

# యెల్లో డెత్

"రాజధానిని కబళిస్తున్న అంతుపట్టని వ్యాధి"

ఆరోజు అన్ని పత్రికలలోనూ ఉన్న పతాక శీర్షిక ఇదే.

ఆందోళనగా వివరాలు చదవసాగాడు డాక్టర్ అశ్వినీకుమార్.

ఢిల్లీ నగరంలోని రామకృష్ణాపురంలోని సెక్టార్ 14లో వారంరోజుల క్రిందట ఒక వింత వ్యాధిసోకి ముందుగా ఒక లొకాలిటీలో పదిమంది మరణించారు. ఆ వ్యాధి ఏమిటో అంతుపట్టలేదు కాని గంట గంటకీ మృతుల సంఖ్య పెరిగిపోసాగింది. ఈ వ్యాధి సోకిన వారికి కళ్ళుమంటలు, ముక్కుమంట, ఊపిరితిత్తులలో మంట, ఊపిరి సరిగ్గా ఆడకపోవడం, వళ్ళంతా ఉడికిపోతున్నట్లు అనిపించడంతో మొదలై గంటలోపలే ప్రాణంపోతోంది. ఏ వైద్యం చేసినా నయం కావడంలేదు. ఆక్సిజన్ ఎక్కించినా ఊపిరి సాఫీగా ఉండడంలేదు. అసలు వ్యాధి ఏమిటో తెలిస్తే దాని నివారణ కనుగొనవచ్చు. అసలు అదేమిటో అంతుపట్టక పోతే చేయగలిగింది ఏమిటి? కేసుల్ని సవ్యంగా పరీక్షించాలన్నా తగిన వ్యవధి ఉంటేగా!

చూస్తుండగానే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ వింత వ్యాధితో రాజధాని నగరం అట్టుడికిపోతోంది.

ఇంతలో డాక్టర్ ప్రశాంత్ అతని వెనకాలే డాక్టర్ నీనా వచ్చారు అక్కడికి. ప్రశాంత్ డాక్టర్ అశ్వనీకుమార్ దగ్గర అసిస్టెంట్.

నీనా డాక్టర్ అశ్వనీకుమార్‌కి కుమార్తె



కాదు. పర్సనల్ సెక్రటరి కూడ. మృకున్నవారు. ప్రభుత్వ పరిశోధనా
అంతేకాదు. తండ్రి జరిపే పరిశోధనలలో సంస్థలలో పనిచేస్తూ తన 46వ ఏట
సహాయపడ్తుంటుంది. ఆ ముగ్గురు కూడా ప్రిమెచ్యూర్ రిటైర్మెంట్ తీసుకొని ఢిల్లీకి
మాలిక్యులర్ బయాలజీలో డాక్టరేట్ పు పాతికమైళ్ల దూరంలో సొంతంగా

లాబొరేటరీ నెలకొల్పుకొని ప్రశాంతంగా పరిశోధనలు చేసుకుంటున్నాడు డాక్టర్ అశ్వనీ కుమార్.

గత ఐదేళ్ళలో డాక్టర్ అశ్వనీకుమార్ తన ఈ లాబొరేటరీలో జరిపిన పరిశోధనలకి, సాధించిన విజయాలకి దేశంలోనేకాక ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఐదేళ్ళ వయసులోనే తల్లిని పోగొట్టుకున్న నీనాను అల్లారు ముద్దుగా పెంచి తన బాటలోనే తీర్చిదిద్దాడు అశ్వనీకుమార్. ఆమె ఏకైక పుత్రిక కావడంలో నీనానే కూతురుగానే కాక కొడుకుగా భావించుకుంటున్న ఆయనకి నీనాకి ఇరవై మూడేళ్ళు వచ్చినా పెళ్ళి చేయాలన్న ఆలోచనే రాలేదు. నిత్యమూ తండ్రితోపాటు ... పరిశోధనలలో మునిగితేలుతుంటే ఆమెకే ఆ విషయం పట్టలేదు. డాక్టర్ అశ్వనీకుమార్ ప్రభుత్వ సర్వీసులో ఉన్నప్పుడు డాక్టర్ ప్రశాంత్ ఆయన దగ్గర అసిస్టెంట్‌గా ఉండేవాడు.

అతనివి అద్భుతమైన తెలివితేటలు. మంచి చురుకుతనం. ఎటువంటి సమస్యనైనా సులువుగా పరిష్కరించే నేర్పు. వీటికితోడు ఆకర్షణీయమైన రూపం—చక్కని ప్రవర్తన. వీటన్నిటి మూలంగా అతనంటే ఎంతో అభిమానాన్ని చూపించేవాడు డాక్టర్ అశ్వనీకుమార్. ఆయన దగ్గర పనిచేయడం ఒక అదృష్టంగా భావించేవాడు ప్రశాంత్. ఈ విధంగా ఇద్దరికీ బాగా కలిసిపోవడంతో ఎప్పుడైతే డాక్టర్ అశ్వనీకుమార్ రిటైర్మెంట్ తీసుకొని సొంత లాబొరేటరీ పెట్టుకున్నాడో ప్రశాంత్‌కుడా తన ఉద్యోగాన్ని వదులుకుని ఆయన వెంట వెళ్ళిపోయాడు. అక్కడే ఉంటూ ఆ కుటుంబంలో ఒక సభ్యుడయిపోయాడు.

ప్రశాంత్‌ని చూడగానే చూసావా ప్రశాంత్. ఈ వింత వ్యాధి సెక్టర్–13లో కూడా ప్రవేశించిందట. ఇప్పటికి పాతికవేల మందిపైగా చనిపోయారు. ఎంతోమంది ప్రపంచ శాస్త్రజ్ఞులు వచ్చి చూసినా ఈ వ్యాధిని వ్యాపింపజేస్తున్న క్రిమి ఏమిటో అంతుబట్టడం లేదట. ఈ వ్యాధి ఇలాగే వ్యాపిస్తే మరికొద్ది రోజుల్లోనే మొత్తం ఢిల్లీ నగరం పీనుగుల పెంట అయిపోతుంది. ఒక్క ఢిల్లీయే కాదు. తర్వాత దేశం మొత్తం ఆపై ప్రపంచంకూడా సర్వనాశనం అయిపోతుంది. అంటూ ఆందోళన వ్యక్తం చేసారు.

"అవును మార్నింగ్ న్యూస్ విన్నాను. పేపర్లలో కూడా చూసాను. పేపర్లన్నిటిలోనూ ఇదే వార్త. సెక్టార్–14లో ఉన్నవాళ్లు దానిమట్టు పక్కల సెక్టార్ వాళ్లు ఈ వ్యాధి ఎక్కడ అంటుకుంటుందోనన్న భయంతో ఖాళీచేసి వలసపోతున్నారట" అన్నాడు ప్రశాంత్.

"ఎయిడ్స్ వ్యాధిని గురించి భయపడినట్లు భయపడుతున్నట్లున్నారు" అంది నీనా.

"నోనో దానికీ దీనికీ ఎక్కడా కంపారిజన్ లేదు. ఎయిడ్స్ ది స్లో డెత్ ప్రాణం తీయడానికి నెలలూ, సంవత్సరాలూ తీసుకుంటుంది. ఈ వ్యాధి కేవలం కొన్ని గంటల్లోనే మట్టుపెట్టేస్తోంది." అన్నాడు

ప్రశాంత్.

"ఎగ్జాక్ట్లీ చాలా కరెక్టుగా చెప్పారు. ఎయిడ్స్ రోగుల్ని దూరంగా ఉంచినట్లు వారిని చూస్తేనే మహమ్మారిని చూసినట్లు వీరిపని కూడా అలాగే అయింది. ఖాళీచేసి వస్తున్నవాళ్ళకి ఎవరూ తమ ఇళ్ళను అద్దెకియ్యడం లేదు. హోటళ్ళలోకి రానియ్యడం లేదు. బస్సులలోకి ఎక్కించుకోవడం లేదు. పరాయి ఊళ్ళవాళ్ళు పొలిమేరల్లోకి కూడా అనుమతించడంలేదు. ఈ పరిస్థితులలో వేల మంది శరణార్థులవలె రోడ్ల ప్రక్కనే ఉండి పోయారట. దీని మూలంగా శాంతిభద్రతల సమస్య, ఆరోగ్య సమస్య కూడా ఉత్పన్న మవుతున్నాయట. నిరాశా నిస్పృహలతో వారు ఎంతకైనా తెగించవచ్చు. ఏమైనా చేయవచ్చునని భయపడుతున్నారు అధికారులు. అంతా గందరగోళంగా ఉంది." అంటూ ఆందోళన వ్యక్తం చేసారు డాక్టర్ అశ్వనీ కుమార్.

"ఆ మృత దేహాలను పరీక్షించి బాడీ టిష్యూలను తెచ్చి మన లేబొరేటరీలో టెస్టుచేస్తే ఏమైనా తెలియవచ్చు." అన్నాడు ప్రశాంత్

"కరెక్టు. ఎంతోమంది పరిశోధనలు చేస్తున్నారనుకో. ఇప్పటి వరకు ఎవరికీ ఇది అంతుపట్టలేదు. అలా అని మనం ఊరుకుంటామా! మనమూ ప్రయత్నం చేయాలి. ఎవరి పరిశోధనలు ఫలిస్తాయో! అయితే వచ్చిన చిక్కల్లా ఈ పరిశోధనలు ఎంతో సమయం తీసుకుంటాయి. ఈ లోగా ప్రమాదం - ముంచుకొస్తుంది. ప్రయోగాలు ఫలించి వ్యాధి నశిస్తుందో అవి ఫలించకముందే మానవాళి అంతా సర్వనాశనం అవుతుందో కాలమే చెప్పాలి. వెంటనే మనం పరిశోధనలు ప్రారంభించాలి" అన్నాడు డాక్టర్ అశ్వనీ కుమార్.

ఫోన్ గణ గణ మ్రోగింది.

"హలో... డాక్టర్ అశ్వనీ కుమార్ స్పీకింగ్"

"దిపీజ్ పి.ఎస్ టు హెల్త్ మినిష్టర్ స్పీకింగ్. మినిష్టర్ వాంట్స్ టు స్పీక్ టు యు. జస్ట్ ఏ మినిట్ ప్లీజ్ బి ఆన్ లైన్"

హెల్త్ మినిష్టర్ లైన్లోకి వచ్చారు.

"గుడ్ మార్నింగ్ డాక్టర్ అశ్వనీకుమార్."

## రిపేరు



సినీతారలయిన సుభద్ర, మౌర్యమధ, సుభద్రకారులో వెళ్తున్నారు.

"ఇది చాలా రేర్ ఇంపోర్టెడ్ కారు. దీని రిపేర్ కోసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు" గొప్పగా అంది సుభద్ర.

"అవునవును. ఆ మెకానిక్ నీ అభిమాని అటకదా.. నీదగ్గర డబ్బు తీసుకోవడం అతనికి చిన్నతనమట. ఆ మెకానిక్కే చెప్పాడు" తాపీగా అంది మౌర్యమధ.

—కె.వెంకటరామ అక్కయ్య (కంకిపాడు)

"వెరీ గుడ్ మార్నింగ్ సర్. ఐ యామ్ ఎట్ యువర్ సర్వీస్"

"థాంక్యూ మాడండి. ఇప్పుడు నేషనల్ ఎమర్జెన్సీ వచ్చింది. ఢిల్లీ నగరం నాశనం అయిపోతోంది. మొత్తం దేశమే నాశనం అయ్యేట్టుంది. ఈ ఆపద నుంచి గట్టెక్కాలంటే మీవంటి శాస్త్రవేత్తల సలహాలూ, సహకారం ఎంతైనా ఉంది. మనదేశంలో మిమ్మల్ని మించిన జీవ శాస్త్రవేత్తలేరు. అందువల్ల ఈ రోజు సాయంత్రం నాలుగుగంటలకి నా ఛాంబర్‌లో ఒక మీటింగ్ ఏర్పాటు చేసారు. దానికి మీరు తప్పక రావాలి. హోం సెక్రటరీ శ్రీ సోమయ్య ఈ మీటింగ్‌కి కన్వీనర్‌గా ఉంటారు."

"తప్పకుండా వస్తాను సార్. దటీజ్ మై డ్యూటీ. ఇప్పటివరకు నేనూ డాక్టర్ ప్రశాంత్ ఈ విషయంలో ఏమి చేయాలా అనే చర్చించుకుంటున్నాం"

"వెరీగుడ్ ఆయన్ని కూడా మీతో తీసుకురండి. ఆ పోలీసులు ఢిల్లీ నుంచి వెళ్లే మార్గాలన్నింటినీ సీల్ చేసారు. మీ కారు చెక్‌పోస్టు దగ్గరకి రాగానే హోం డిపార్టుమెంట్ అధికారులు మిమ్మల్ని రిసీవ్ చేసుకుంటారు. అక్కడినుంచి మీరు ఇక్కడికి వచ్చే ఏర్పాట్లు వారే చేస్తారు"

"థాంక్యూసర్ ఉయ్‌షల్‌బి దేర్ ఆన్ టైం"

ఫోన్ పెట్టేశాక "ప్రశాంత్ విన్నావుగా హెల్త్ మినిస్టర్ కాల్. ఈ వింత వ్యాధి విషయం చర్చించడానికి ఈ సాయంత్రం నాలుగు గంటలకి ఈయన మీటింగ్ పెట్టాడు. మనిద్దర్నీ రమ్మన్నాడు." అన్నాడు డాక్టర్ అశ్వని కుమార్.

నీనా దిగులుగా చూసింది.

"దిగులుపడకమ్మా. ఆయన ఆహ్వానించింది మా ఇద్దరినేననుకో. కాని నువ్వు లేకుండా ఎలా జరుగుతుంది! నువ్వు నా అమ్మాయివే కాదు. నా పర్సనల్ సెక్రటరీవి కూడా. ఆ హోదాలో నువ్వు నా వెంట ఎక్కడికేనా రావచ్చు." అన్నాడు ఆయన

నీనా ముఖం వికసించింది.

ఢిల్లీ పొలిమేరలో ఆగ్రా రోడ్‌మీద పది కిలోమీటర్ల దూరంలో చెక్‌పోస్టు ఉంది. అక్కడ కారు ఆపి డ్యూటీ ఆఫీసర్‌కి తన కార్డు చూపించాడు డాక్టర్ అశ్వనీకుమార్. ఆయన మర్యాదగా కూర్చోమని చెప్పి ఇంటర్‌కాంలో ఎవరితోనో మాట్లాడాడు.

వెంటనే లోపలనుంచి యూనిఫాంలోవున్న ఒక ఆఫీసర్ వచ్చి తనని పరిచయం చేసుకున్నాడు. ఢిల్లీలో నెలకొన్న ప్రమాదకరమైన పరిస్థితుల దృష్ట్యా... తీసుకున్న జాగ్రత్తలను ఆయన వివరించాడు.

అక్కడ వ్యాధి సోకిన శరీరం పసుపుపచ్చగా మారిపోతోంది. ఆ తర్వాత ప్రాణం పోతోంది. అది ఏమి వ్యాధో తెలియని కారణంగా దానికి 'ఎల్లో డెత్ డిసీజ్' అని పేరు పెట్టారు వారు. అది అంటువ్యాధిలాగా వ్యాపిస్తున్న కారణంగా ఏదైనా ఫలితం ఉండవచ్చునన్న ఆశతో ప్రివెంటివ్‌గా టీకాలు వేస్తున్నారు. ఈ టీకాలు వేసే ఏర్పాటును ఆ చెక్‌పోస్టులో

కూడా చేసారు. అక్కడ వారి ముగ్గుర్నీ ఆ టీకాలు వేసుకోవాలని చెప్పారు. తర్వాత నగరంలో ఉన్న గాలి కలుషితం అయింది కనుక ప్రత్యేకమైన ఎయిర్ టైట్ కారును ఏర్పాటు చేశామనీ దానిలో వెళ్ళమనీ చెప్పారు. నిజానికి హెల్త్ మినిస్టర్ ఉన్న ప్రాంతంకాని అక్కడికి వెళ్ళేదారిలోకాని ఈ వ్యాధి వ్యాపించలేదు. కాని అక్కడికి వెళ్ళే దారికి రామకృష్ణాపురం కొంత సమీపంలోనే ఉండడంవల్ల ఈ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు.

వారు ముగ్గురు ఆ ప్రకారం టీకాలు వేయించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కారులో వెళ్ళారు. హెల్త్ మినిస్టర్ కార్యాలయంలో కూడా బయటినుంచి కలుషితమైన గాలిలోపలకి రాకుండా ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకొన్నారు.

డాక్టర్ అశ్వినీకుమార్ కారుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గరాజ్‌లోకి తీసుకువెళ్ళారు. ఆ గరాజ్‌లో బయటిగాలి రాకుండా ఏర్పాట్లు చేసారు. అక్కడి నుంచి ప్రత్యేకమైన ద్వారం గుండా రిసెప్షన్ దగ్గరకి వెళ్ళారు. అక్కడ వారిని హోం సెక్రటరీ శ్రీ సోమయ్య స్వయంగా రిసీవ్ చేసుకున్నారు. రావలసిన వాళ్ళు అందరూ వచ్చాక వారిని మినిస్టర్‌గారి ఛాంబర్‌లోకి తీసుకువెళ్ళారు.

హెల్త్ మినిస్టర్, హోం మినిస్టర్ ఇద్దరూకూడా ఆ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ సోమయ్య అక్కడ ఉన్నవారినందర్నీ పరిచయం చేసారు. "వీరు ఆనరబుల్ హెల్త్ మినిస్టర్ శ్రీ నర్సింగరావు, వీరు ఆనరబుల్ హోం మినిస్టర్ శ్రీ గుర్నామ్‌సింగ్. వీరు అందరికీ తెలిసిన వారే అయినా లాంఛనంగా పరిచయం చేసాను. వీరు పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ శ్రీవాత్సవ. ప్రజలు తమ ఇళ్ళను, ఆస్తులను వదిలిపెట్టి రోడ్ల ప్రక్కన మకాం పెట్టడంతో ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతల సమస్యలు తీవ్రంగా



## భారత పర్వం

మనదేశం... జనాభా సమస్యతో సతమతమవుతోందని మనకందరకూ తెలుసు! మరి భూగ్రహం మీద ఉన్న మొత్తం భూతల వైశాల్యంలో మనదేశ భూభాగం ఎంతో తెలుసా! రెండున్నర శాతం మాత్రమే!

అయితే ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా మాత్రం 15 శాతం దాకా ఉంది! మనదేశ జనాభా అయిన 78 కోట్లలో 80 శాతం గ్రామాల్లోనే నివసిస్తున్నారు. అయితే దేశంలో ఉన్న ఆరు లక్షల గ్రామాల్లో...సగం గ్రామాల్లో జనాభా 500 కంటే తక్కువగానే ఉంటుందంటే మనం ఆశ్చర్యపోవాలి!

జూపిటర్

ఉత్పన్నమయ్యాయి. ఆ విషయాలు మీరు చూస్తారు. ఈయన డాక్టర్ జింగ్ యాంగ్. టాక్సాలజీలో ప్రపంచ ప్రసిద్ధిగన్న సైంటిస్టు. డాక్టర్ జింగ్ అన్న పేరుతో చాలామందికి పరిచయం ఉంటుంది. మావో కాలంలో చైనాలో మేధావులను నాశనం చేసినప్పుడు ఆయన తప్పించుకు పారిపోయి ఎన్నో దేశాలలో అజ్ఞాతవాసం గడిపారు. కొద్దినెలల క్రితం మనదేశానికి వచ్చి ఇక్కడే స్థిపరడే ఉద్దేశంతో భారత పౌరసత్వానికి అప్లయ్‌చేసాడు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే టాక్సాలజీలో ఆయనకున్న విజ్ఞానం, అనుభవం దృష్ట్యా ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం సూచించగలరేమోనన్న ఆశతో ఆయన్నికూడా ఈ ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించాం."

పేరు వినడమేకాని అప్పటివరకు చూడకపోవడంతో డాక్టర్ జింగ్ వంక ఆసక్తితో చూసారు డాక్టర్ అశ్వనీకుమార్, ప్రశాంత్‌లు.

డాక్టర్ జింగ్ కూడా వాలుకన్నులతో వారి వంకచూసి చిరునవ్వు నవ్వాడు.

జింగ్ నోట్లో పొడుగాటి పైప్ ఉంది. సాధారణంగా అంతపెద్ద పైప్‌ను ఎవరూ వాడరు. ఆ పైప్‌లోని టుబాకో డస్టు ఆరిపోయిందో లేదో వెలిగించనేలేదో కాని అందుల్లోంచి పొగరావడం లేదు. ఆ వట్టి పైప్‌నే పీలుస్తున్నాడు ఆయన.

అది చూసి "ఈ చైనా వాళ్ళు విచిత్రమైన వ్యక్తులు" అనుకున్నాడు అశ్వనీకుమార్. పరిచయాలు పూర్తి అయ్యాక హెల్త్ మినిష్టర్ హోం మినిస్టర్‌లు పరిస్థితి తీవ్రతని వివరించి శాస్త్రజ్ఞులే ఈ సమస్యకి పరిష్కారం కనుగొనాలని కోరారు.

"ముందుగా మేము సెక్టార్–14కి వెళ్ళి ఈ వింత వ్యాధి ఎక్కడ మొదలయింది, ఎటువైపు వ్యాపించిందీ సర్వే చేయాలి. కొందరి పేషెంట్లనూ చూడాలి. అలాగే చనిపోయిన వారి దేహాలను పరీక్షించడంతోపాటు వాళ్ల బాడీ టిష్యూలనుకూడా లేబొరేటరీలలో పరీక్షచేయాలి. అప్పుడే ఒక నిర్ణయానికి రాగలం" అన్నాడు డాక్టర్ అశ్వనీకుమార్.

"ఓ.... ష్యూర్ ఇప్పుడు మీరు వచ్చిన ఎయిర్ కైట్ కార్లోనే వెళ్లవచ్చు. మిస్టర్ శ్రీవాత్సవ మీ వెంట ఉంటారు. మీకు కావలసిన వివరాలన్నీ ఆయన చెప్పగలరు" అన్నాడు శ్రీ సోమయ్య.

"వాట్ డుయు సే డాక్టర్ జింగ్?" అని అడిగాడు అశ్వనీకుమార్.

జింగ్ కళ్ళుమూసుకుని కొంచెంసేపు ఏదో దీర్ఘంగా ఆలోచించాడు. తర్వాత పైప్‌ని గట్టిగా పీల్చి "ఓ.కే అలాగే చేద్దాం. ముందు అక్కడికి వెళ్ళాక తర్వాత ప్రోగ్రాం ఆలోచించుకోవచ్చు" అన్నాడు.

ఆయన పైప్ పీల్చే పద్ధతి నవ్వు తెప్పించింది ప్రశాంత్‌కి.

* * *

ఎయిర్‌కైట్ కారు బయలుదేరింది. ముందుసీట్లో డ్రైవర్ ప్రక్కన శ్రీవాత్సవ, ఆయన ప్రక్కన డోర్ దగ్గర డాక్టర్ జింగ్

కూర్చున్నారు. వెనకసీట్లో ప్రశాంత్, నీనా, అశ్వనీకుమార్ కూర్చున్నారు.

కొంచెం దూరం వెళ్ళే సరికి రోడ్లన్నీ చేతుల్లో సూట్ కేసులుతోవున్న జనంతో నిండిపోయి ఉన్నాయి. వాళ్ళందరి ముఖాలూ పీక్కుపోయి, డోక్కుపోయి ఉన్నాయి. అందరి ముఖాల్లోనూ భయం, ఆందోళన ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. వాళ్ళని సర్దడానికి పోలీసు బలగం ఉంది కాని వాళ్ళేమీ చేయలేకపోతున్నారు. ఆ జనాన్ని ఏల్చుకొంటూ అతి కష్టంగా బహునెమ్మదిగా కారు నడుపుతున్నాడు డ్రైవర్. యూనిఫాంలోవున్న పోలీస్ డి.జి అందులో ఉండడం పైలట్ కారులాగా హారన్ మోగిస్తుండడం వల్ల జనందాని దగ్గరగా రావడానికి భయపడ్డారు కాని లేకుంటే దానిని చుట్టుముట్టి ముందుకి సాగనిచ్చేవాళ్లు కాదు. వళ్ల తెలీని కోపంలో విచక్షణ నశించేటట్లు ఆవేదనతోనూ, ఆవేశంతోనూ ఊగిపోతున్న వారు ఏమైనా చేయవచ్చు.

కారు అతికష్టంమీద జనాన్ని దాటుకుని సెక్టార్ 14 వైపుగా వెళ్ళింది. అది సమీపిస్తుండగా జనం పల్చనైపోయారు. సెక్టార్ లోపల అంతా ఇంచుమించు నిర్మానుష్యంగా ఉంది. అంతా స్మశాన ప్రశాంతి. ఏదో దయ్యాల నగరంలో తిరుగాడు తున్నట్లుంది.

కారు సెక్టరులో ప్రవేశించింది.

ఇంతలో ఉన్నట్లుండి ఏదో కదిలిపోతున్నట్లు, రాళ్ల దొర్లిపోతున్నట్లు భూకంపం వస్తున్నట్లు చప్పుడైంది.

అది ఏమిటా అని అటువైపు చూస్తుండగానే ఎదురుగా ఓ నూటయాభై గజాల దూరంలో నాలుగంతస్థుల మేడ కుప్పకూలిపోయింది. వెంటనే పెద్ద శబ్దం. దట్టంగా అలుముకున్న దుమ్ము.

డ్రైవర్ సడన్ బ్రేక్ వేసి కారుని ఆపాడు. ఆ అదురుకి ముందుకి వెళ్లిపడ్డారు



అందరూ. కొంచెం సేపు ఎదుట ఏమున్నదీ కన్పించలేదు. తేరుకున్నాక అందరూ అటే చూస్తుండిపోయారు. ఈ హఠాత్పరిణామం ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు.

డాక్టర్ జింగ్ తదేకంగా అటే చూస్తుండిపోయాడు.

కొంచెం సేపటికి మళ్ళీ కారు బయలుదేరింది.

అంతకుముందే మరికొన్ని ఇళ్లుకూడా కూలిపోయినట్లున్నాయి. గుట్టలు కనిపిస్తున్నాయి. అయితే ఆ సెక్టార్ ప్లాన్డ్‌గా కట్టింది కావడంతో విశాలమైన రోడ్లు ఉండడంవల్ల కారు వెళ్లడానికి ఇబ్బంది అనిపించడంలేదు.

''ఇప్పటివరకూ ఈ సెక్టర్‌కి పట్టినపీడ ఒక ఎల్లో డెత్ అనే అనుకున్నాం. ఇప్పుడు పక్కా ఇళ్ల కూలడం కూడా మొదలయింది'' అన్నాడు అశ్వనీ కుమార్.

''ఇది చూస్తే ఎల్లోడెత్ మనం అనుకున్నట్లు సూక్ష్మజీవుల వల్ల వచ్చిన వ్యాధి కాదేమో! అసలు అది అంటువ్యాధి కూడా కాదేమో! ఏదైనా తీవ్రమైన పొల్యూషన్ మూలంగా ప్రాణాలుపోవడం, ఇళ్ల కూలడం జరుగుతుందేమో ననిపిస్తోంది'' అన్నాడు ప్రశాంత్.

డాక్టర్ జింగ్ వారిద్దరి వంక వింతగా చూసాడు.

''వాట్ డూయూ సే డాక్టర్ జింగ్?'' అన్నాడు అశ్వనీకుమార్.

జింగ్ పైప్‌ని గట్టిగా పీల్చి ''పరీక్షించందే ఏదని ఖాయంగా చెప్పగలం? ఎనీవే ఉయ్ ఆర్ నియర్ అవర్ జాబ్ లెటజ్ ఫైండ్ వాట్ ఇటీజ్'' అన్నాడు.

కారు ఒక పొడవైన టన్నెల్ గుండా పోతోంది. టన్నెల్ చివరి భాగం ఇంక కొంచెం దూరంలోనే ఉంది. ఉన్నట్లుండి అక్కడి నేలంతా కదిలిపోవడం మొదలు పెట్టింది. టన్నెల్‌లో రాళ్లు కదిలిపోతున్న శబ్దం. టన్నెల్ కూలిపోతోంది. డ్రైవర్ ఒక్కసారి స్పీడ్ పెంచాడు. ఏ అవాంతరానికైనా సిద్ధపడడానికన్నట్లు ప్రశాంత్, అశ్వనీకుమార్, జింగ్ డోర్స్ తెరిచి హాండిల్స్ గట్టిగా పట్టుకున్నారు.

కారు టన్నెల్‌లో నుంచి బయటకు వచ్చేస్తోంది. ఉన్నట్టుండి దభీమంటూ టన్నెల్ కూలిపోయింది. అదృష్టవశాత్తూ కారు అప్పటికి సీట్స్ ఉన్న మేరకు బయటికి వచ్చేసింది. అయితే డిక్కీమీద రాళ్లు పడడంతో అది అప్పడంలాగా అణిగిపోయింది. డ్రైవర్ సడన్ బ్రేక్ వేసాడు అప్రయత్నంగా.

అప్రయత్నంగానే డోర్ తెరిచి ఒక్క ఉదుటున బయటకు దూకాడు జింగ్. అలాగే అటు తర్వాత అశ్వనీ కుమార్ దూకేసాడు. ఇటు ప్రశాంత్ నీనా చెయ్యి పుచ్చుకుని దూకేసాడు. డ్రైవర్ శ్రీవాత్సవ అటు డోర్ తీసుకుని బయటపడ్డారు. కొంచెం సేపటివరకూ ఆ షాక్‌నుంచి ఎవ్వరూ తేరుకోలేదు. డాక్టర్ జింగ్ వయసు మీరిన వాడేమో ఒకటే ఆయాసపడసాగాడు. ఇంతలో ఉన్నట్లుండి ''నా పైప్ నా పైప్'' అంటూ వెతకడం మొదలుపెట్టాడు.

అటువంటి సమయంలో పైపుని

గురించి వెతకడం అందరికీ ఆశ్చర్యం కల్పించింది.

టన్నెల్ కూలినచోట లేచిన దుమ్ము ఇంకా దట్టంగానే ఉంది.

జింగ్ "నాపైప్ నాపైప్" అంటూ వెతుకుతూ ఆ దుమ్మువైపుకి పరిగెత్తుకుంటూ వెళ్లాడు. ఆ తర్వాత ఏమైందీ కనిపించలేదు.

ఇంకా టన్నెల్ కూలుతున్న శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. జింగ్ ఆ రాళ్లకిందపడి కూరుకుపోయాడేమో పత్తాలేదు. అతని ప్రవర్తన అందరికీ విచిత్రంగా అనిపించింది. బహుశా షాక్ మూలంగా మతి స్థిమితం కోల్పోయి ఆ విధంగా చేసాడేమోననుకున్నారు. అతన్ని తలుచుకుంటే వారందరికీ ఎంతో బాధ అనిపించింది.

ఇంతలో అందరికీ కళ్లు మంటలు, ఒళ్లు నిమనిమలాడడం, ముక్కు ఎండిపోయినట్లు ఊపిరి తీసుకోడం కష్టమవుతున్నట్లు అనిపించింది. గాలిలోనే ఏదో ఘాటైన వాసన ఉన్నట్లు అనిపిస్తోంది. ఇవన్నీ 'ఎల్లో డెత్' వ్యాధి లక్షణాలే.

ఇంక లాభం లేదు. అందరికీ ఎల్లో డెత్ సోకేటట్లుంది. ఇంత బతుకూ బతికి ఇంటి వెనకాల వచ్చినట్లు చివరకి ఈ అపర స్మశానంలో దిక్కుమాలిన చావు చావాల్సి వచ్చేట్లుంది. ముందు అక్కడినుంచి బయటపడాలి.

"చూడండి ఆ ఎదురుగావున్న ఇంట్లో మేము ఎయిర్ టైట్ కంపార్టుమెంట్ ఏర్పాటు చేసాం. అక్కడ ఈ పొల్యూటెడ్ ఎయిర్ రాదు. మేము ఇక్కడ ఇన్వెస్టిగేట్ చేస్తున్నప్పుడు ఆ ఏర్పాటు చేసుకున్నాం. ముందు మనం అక్కడికిపోయి ఒళ్లు కడుక్కుని మంచి గాలి పీల్చుకుందాం. అక్కడికి పోయాక నేను వైర్‌లెస్ మెసేజ్ ఇచ్చి మరోకారు తెప్పిస్తాను పదండి" అన్నాడు శ్రీవాత్సవ.

అందరూ లేచారు. అశ్వనీకుమార్ లేవగానే అక్కడ డాక్టర్ జింగ్ పైప్ కనిపించింది.

దానిని చూస్తూనే "అరే అదుగో డాక్టర్ జింగ్ పైప్. దీనికి ఆయనకీ ఏమి అనుబంధమో కాని అది కనిపించకపోయే

## మోడల్



తను వేసే చిత్రానికి మోడల్‌గా వుండమని శాలిని అడిగాడు గోవర్ధన్.

"అమ్మో..మోడల్‌గానా నాకు భయం అందులోనూ మగాడిముందా.." అంది శాలిని.

"నో...నో.. భయపడకు.. నేనింత వరకు నా చిత్రాలకోసం వాడిన ఏ మోడల్‌ని కనీసం తాకనయినా తాకలేదు" అన్నాడు గోవర్ధన్.

"ఇంతకు ముందు మీ దగ్గర మోడల్స్‌గా ఎవరు పనిచేసారు" అడిగింది శాలిని.

"రెండు పావురాలు, ఒక గాడిద, ఒక యాపిల్ చెట్టు" చెప్పాడు గోవర్ధన్.

కె.వెంకటరామ అక్కయ్య (కంకిపాడు)

సరికి పిచ్చివాడైపోయాడు.

ఇంతసేపూ మీరు దానిమీదనే కూర్చున్నట్టున్నారు. అందుకే కనిపించలేదు.'' అంటూ దానిని తీసాడు ప్రశాంత్.

ఆ పైప్‌కి గొట్టం ఒకటే కాదు పొడుగ్గా ఉంది. డస్ట్‌పేస్ భాగం కూడా బాగా లోతుగా వెడల్పుగా ఉంది. ఆ పైపుని ప్రత్యేకంగా చేయించినట్లనిపించింది. ఆ గొట్టంలోని పొడిని కొంచెం చేతిలో పోసుకున్నాడు ప్రశాంత్. పైన పొగాకు పొడి ఉంది. అడుగున తెల్లని సన్నని స్ఫటికాలున్నాయి. అదేమిటోనని వాసన చూసాడు కాని దానిని గుర్తించలేకపోయాడు. బహుశా హెరాయిన్ వంటి మత్తు పదార్థం దేనినో అందులో వేసి పీలుస్తుండాలి. అందులో చైనావారికి నల్లమందుభాయిలని పేరుకూడాను అనుకున్నాడు ప్రశాంత్. ఆ పైప్‌ని జేబులో వేసుకుని 'డాక్టర్ జింగ్ కనిపిస్తే ఇచ్చేస్తాను' అన్నాడు.

''అరే... మన కారేమిటి ఇలా అయింది! రంగుని ఏదో తినేసినట్టు తూట్లు పడినట్లు అయిపోయింది!' అన్నాడు అశ్వనీ కుమార్ కారువంక చూస్తూ ఆశ్చర్యంగా.

అప్పటికవరకూ ఎవరూ ఆ విషయం గమనించలేదు.

టన్నెల్ కూలింది కారు డిక్కీమీద. ముందు భాగానికేమీ కాలేదు. అయినా అదికూడా ఇంత అకస్మాత్తుగా ఆ విధంగా అవడం అందరికీ ఆశ్చర్యం వేసింది.

ఇంకా అక్కడ వుండడం అందరికీ బాధాకరంగా ఉండడంతో అందరూ పరుగువంటి నడకతో శ్రీవాత్సవ చెప్పిన ఇంటికి వెళ్ళారు. అక్కడ అందరూ శుభ్రంగా స్నానంచేసి మంచి గాలి పీల్చుకున్నాక ప్రాణం కుదుటపడింది.

శ్రీవాత్సవ వైర్‌లెస్ మెసేజ్ ఇచ్చి మరో కారును వెంటనే పంపమన్నాడు. డాక్టర్ అశ్వనీకుమార్ కోరిక మేరకు ఒక మార్చ్యురీ వాన్‌ని కూడా పంపమన్నాడు. అందులో పరీక్షలకోసం కొన్ని శవాల్ని తీసుకువెళ్ళాలని ఆయన ఉద్దేశం.

మరో గంటలో ఇంకో కారు మార్చ్యురీ వాన్ వచ్చాయి.

''ప్రశాంత్ మీరు శవాల్ని తీసుకొని వెళ్ళండి. నేనూ, నీనా ఇక్కడే ఉండి పరీక్షలు జరుపుతాం'' అన్నాడు అశ్వనీ కుమార్‌తో

''మీరిద్దరూ ఇక్కడ ఉంటారా?'' ఎంత ప్రమాదం! అన్నాడు ఆయన.

''ఫర్వాలేదు. ఇక్కడ గాలిని పొల్యూట్ చేస్తోందేమిటో నేను కనుక్కొన్నాను. దానికి విరుగుడు ఏమిటో కూడా నాకు తెలుసు. అది అందుబాటులో కూడా ఉంది. అయితే ఈ పొల్యూటెంట్ ఎక్కడినుంచి వస్తోందో ఎందుకు వస్తోందో తెలుసుకుని అరికట్టాలి. అందుకోసం నేనూ నీనా ఇక్కడే ఉండిపోతాం. మాకేం ఫర్వాలేదు. వివరాలు తర్వాత చెప్తాను'' అన్నాడు ప్రశాంత్.

శ్రీవాత్సవ అతనివంక ఆశ్చర్యంగా చూసాడు.

ప్రశాంత్ శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉన్న అశ్వనీ కుమార్ మారు మాట్లాడకుండా అతని భుజంతట్టి వెళ్లిపోయాడు.

* * *

ఆ చుట్టుపక్కల అన్నీ అంతకుముందు కాపరాలు ఉన్న ఇళ్లే. అయితే అందరూ ఖాళీ చేసి వెళ్ళిపోవడంతో ఇపుడా ఇళ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

ప్రశాంత్ అదే ఫ్లాట్‌లో ఉన్న ఒక రెసిడెంటల్ పోర్షన్‌లోకి వెళ్లాడు. అక్కడ వంటింట్లో కొంచెంసేపు వెతికి ఒక పెద్ద జార్‌లోని తెల్లని పొడిని తీసాడు. దానిని వాసన చూసి పనికి వస్తుందనుకున్నట్లు తల ఆడించి దానిని ఒక కాగితంలో పోసి కట్టుకున్నాడు. నీనా అదంతా విచిత్రంగా గమనించింది కాని మారు మాట్లాడలేదు.

ప్రశాంత్ ఆ పొడిని కొంత ఎక్కువగానే రుమాలులో పోసి మడతపెట్టి బయటకు వచ్చినప్పుడు దానిని వాసన చూస్తూండమన్నాడు. తానూ అలాగే చేసాడు.

ఇద్దరూ బయటకు వచ్చారు.

ప్రశాంత్ జేబులోంచి ఒక చిన్న మీటర్‌ని తీసాడు. అది గాలిలోనుంచి వస్తున్న ఘాటైన పదార్థపు స్థాయిని తెలుపుతోంది. ఆ మీటర్ రీడింగ్ ఆధారంగా ఆ వాసన స్వతహాగా ఎక్కడనుంచి వెలువడుతుందో తెలుసుకోడానికి ఎక్కువ సమయం పట్టలేదు. అది ఆ సెక్టార్‌లో ఇంచుమించు ఒక మూలగావున విశాలమైన ఇంటినుంచి వస్తోంది.

ప్రశాంత్, నీనా ఆ ఇంటిచుట్టూ ఒకసారి తిరిగి చూసారు. ఆవరణ గోడ ఎత్తుతక్కువగా ఉండడంతో సులువుగా లోపలికి వెళ్లగలిగారు. అక్కడ పూర్తిగా నిర్మానుష్యంగా ఉండడంతో ఎవరికంటా పడలేదు.

ఇంటిలోపల ఏదో మర ఆడుతున్నట్లు శబ్దం అవుతోంది.

పిల్లిలాగా నడుచుకుంటూ అటు వెళ్లారు ఇద్దరు.

ఒక గదిముందు స్టూల్‌మీద కూర్చుని

## అమెరికా ఘనత



ప్రపంచంలో ప్రతిరోజూ... 20వేల విమానాలు అటూ ఇటూ తిరుగుతూ ఉంటాయి. స్వదేశంలోనే తిరిగే విమాన ప్రయాణీకులు సంఖ్య..10 లక్షల 50వేలుగా.. అంతర్జాతీయ విమానాల్లో ఎక్కేవారి సంఖ్య..3,50,000. మొత్తంమీద ప్రపంచంలోని విమానాలు ఎగిరే దూరం 22 మిలియన్ కిలోమీటర్లు!

ప్రతిరోజూ..అమెరికాలో ఆరులక్షల మంది విమాన ప్రయాణం చేస్తూ ఉంటారు! ప్రపంచ విమాన ప్రయాణీకులలో వీరి సంఖ్య 60 శాతం! ప్రపంచంలో అత్యంత హడావుడిగా ఉండే ఎయిర్‌పోర్ట్ చికాగోది! ఆ విమానాశ్రయంలో ప్రతిరోజూ విమానాలు ఎక్కేవారి సంఖ్య లక్షాపదిహేనువేలు! అంటే..ఇప్పట్లో మరే దేశం..అమెరికాను కనీసం విమాన ప్రయాణాల విషయంలో..ఓడించలేదన్నమాట! కంగ్రాట్స్ అమెరికా!

జూపిటర్

కునికిపాట్లు పడుతున్నాడు కాపలావాడు.

వెనకాలే వెళ్లి అతని మెడమీద గట్టిగా ఒక్క దెబ్బ కొట్టాడు ప్రశాంత్.

కయ్ కుయ్‌మనకుండా కిందపడ్డాడు వాడు.

వెంటనే వాడినోరు, కాళ్లూ చేతులూ కట్టేసాడు ప్రశాంత్.

ప్రశాంత్, నీనా నెమ్మదిగా లోపలికి వెళ్లారు. శబ్దం ఎక్కువగా వినిపిస్తోంది. కొంచెం ముందుకు వెళ్లేసరికి ఒక పెద్ద గాజు గోళం కనిపించింది. అందులో ఏదో గోధుమరంగు పదార్థం గిరగిరా తిరుగుతోంది. దానికి ఇంటికప్పునుంచి వచ్చిన ఒక పెద్ద గొట్టం ఒకటి కలిపి ఉంది. అదే విధంగా గోళానికి అవతలివైపు నుంచి మరో గొట్టం మరోవేపు కలిపివుంది. దగ్గర్లో బోలెదు బస్తాలున్నాయి.

ఆశ్చర్యం!

ఆ గోళం దగ్గర డాక్టర్ జింగ్ ఉన్నాడు. ఒక బస్తాలోని పదార్థం తీసి ఆ గోళంలో పోసాడు. గడవైపున ఉన్న ఒక వాల్వుని మూసి గోళంలో పదార్థం వేగంగా తిరిగేటట్లు చేసాడు. ఆ తర్వాత ఆ వాల్వ్‌ని వదులు చేసాడు. ఆటు తర్వాత వెనక్కి తిరిగేసరికి ప్రశాంత్ నీనా కనిపించారు. ముందు ఒక్కక్షణం దిగ్భ్రాంతి చెందినా వెంటనే తేరుకుని "కమాన్ మైడియర్ ప్రశాంత్ యూఆర్ టూ స్మార్ట్. నాకు తెలుసు నువ్వు వస్తావని. అయితే ఆ అమ్మాయిని కూడా తెస్తావని అనుకోలేదు. యు అప్పియర్ టు బి లౌ బర్డ్స్. యు కెన్ డై టుగెదర్' అంటూ పిస్టల్ తీసి గురి పెట్టాడు.

ప్రశాంత్, నీనా భయం భయంగా ఆ వాల్వ్‌వున్న గోడవైపుకి వెళ్లారు.

"తప్పించుకోడానికి ప్రయత్నం చెయ్యకు. అటు దారేం లేదు. నా చేతిలో చిక్కాక ఇంక బయటకు పోవడంకల్ల" అంటూ వెకిలిగా నవ్వాడు జింగ్.

"మిస్టర్ జింగ్ ఎలాగో చావబోతున్నాం. ఈ ఆపరేటస్ ఏమిటో ఇదంతా ఎందుకో చెప్పు. ఇక్కడ అడుగుడుగునా నీ మేధస్సు కనిపిస్తోంది. అది తెలుసుకుని తృప్తిగా చనిపోతాం" అన్నాడు ప్రశాంత్.

తన మేధస్సుని పొగిడేసరికి ఉబ్బిపోయాడు జింగ్. చెప్పడం మొదలుపెట్టాడు.

"మీరు అనుకున్నట్లు నేను చైనా నుంచి పారిపోయి వచ్చిన శాస్త్రవేత్తను కాను. నేను శాస్త్రవేత్తనే కాని వారి ఏజంటును. మా దేశం ఇండియాని సొంతం చేసుకోవాలని పథకం వేసింది. యుద్ధం చేసి స్వాధీనం చేసుకోవడం కష్టం కాదు. కాని అంతర్జాతీయంగా అల్లరి పడతాం. పైగా ఏ అగ్రరాజ్యమో మీ అండగా వస్తుంది. అందువల్ల చాపకింది నీరు వంటి పథకం రూపొందించాం. ఈ గోళంలో ఉన్న పదార్థం చూసారా! ఇది మెగ్నీషియంకు సంబంధించిన ఒక లవణం. అది కెటలిస్టుగా (ప్రేరేపకం) పనిచేస్తుంది. ఆ పై గొట్టంలోంచి గాలి ఈ గోళంలోకి లాగబడుతుంది. గాలిలో నైట్రోజన్, ఆక్సిజన్ పుష్కలంగా ఉన్నాయి. అవి ఈ కెటలిస్టు సహాయంతో నైట్రోజన్

పెరాక్సయిడ్‌గా మారుతుంది. దాని ఫార్ములా తెలుసా?

$N_2 + ZO_2 — ZNO_2$

ఇది రెండో గొట్టంలోంచి మళ్లీ బయట గాలిలోకి పోతుంది. అక్కడ గాలిలోవున్న తేమతో కలిసి నైట్రిక్ ఆసిడ్‌గా మారుతుంది. ఇది చాలా ఘాటైనది. లోహాల్ని సిమెంట్‌నీ అన్నిటినీ తినేస్తుంది. అందుకే ఇళ్లు కూలిపోతాయి. అలాగే ఆ గాలి పీల్చిన వారికి ఊపిరి ఆడనీయకుండా ఒళ్ళంతా పచ్చగా చేసి గంటల్లో ప్రాణాలు తీస్తుంది. ఈ విధంగా ఒకప్రక్కనుంచి వేలసంఖ్యలో జనం చస్తుంటే మరో ప్రక్కన ఇళ్లు ఊళ్లు సర్వనాశనం అవుతాయి. ఈ విధంగా కొద్దినెలల్లోనే ఇండియా సర్వనాశనంఅవుతుంది. అప్పుడు గాలిని శుభ్రంచేసి నెమ్మది నెమ్మదిగా మేము మీ దేశాన్ని ఆక్రమించుకుంటాం. మమ్మల్ని అడడ్డే వారుండరు.

జింగ్ ఆనందంగా చెప్పుకుపోతున్నాడు.

వెనకగా కట్టుకున్న ప్రశాంత్ చేతులు ఏమో చేస్తున్నాయి.


జింగ్ మాటలు పూర్తికాలేదు. పెద్ద శబ్దంతో ఆ గాజుగోళం పగిలి ఆ ముక్కలు బాణాలలాగా జింగ్ దేహం అంతటా గుచ్చుకున్నాయి. మరో నిమిషంలో నెత్తుటి ముద్దగా మారి కూలిపోయాడు జింగ్.

నీనా చేయి పట్టుకుని పరుగుపరుగున బయటికి వచ్చాడు ప్రశాంత్.

రోడ్ మీద కొంతదూరం వెళ్లే సరికి ఎదురుగా పోలీస్ కార్ కనిపించింది.

అందులో శ్రీవాత్సవ, అశ్వనీకుమార్ ఉన్నారు. ప్రశాంత్ నీనాను తీసుకుని వారు నగరానికి వెళ్లారు. దారిలో ప్రశాంత 'మీరెలా వచ్చారు?' అని అడిగారు.

"మేము మీకోసం వచ్చాం. మీరు అక్కడ లేకపోయే సరికి వెతకడం మొదలు పెట్టాం. ఇంతలో పెద్ద ఎక్స్‌ప్లోజివ్ అయిన శబ్దం విని అటు వచ్చాం" అన్నాడు అశ్వనీ



కుమార్.

* * *

మినిస్టర్‌గారి ఛాంబర్‌లో తిరిగి అందరూ సమావేశమయ్యారు. ఆయన 'డాక్టర్ ప్రశాంత్ ఢిల్లీ నగరాన్నే కాదు. దేశాన్నే రక్షించారు మీరు. దీనిని మీరు ఎలా సాధించారు?'' అని అడిగారు.

''మొదట అందరిలాగే ఇదేదో వింత వ్యాధి అని నేనూ అనుకున్నాను. కానీ ఇళ్లు కూలిపోవడం, లోహాల్ని తినేయడం, మనుష్యులు ఊపిరాడక చనిపోతూ చచ్చుబడడం ఇవన్నీ చూస్తే ఇది యాసిడ్ ప్రభావమని ఎవరో కావాలనే చేస్తున్నారని అర్థం అయింది. డాక్టర్ జింగ్ వెలిగించని పైపును పీలుస్తుండడం నాలో అనుమానాన్ని రేకెత్తించింది. పైగా ఆయన టాక్సికాలజిస్టు. అంటే విష పదార్థాల గురించి తెలిసినవాడు. తర్వాత ఆయన పైపులో తెల్లని పదార్థం కనిపించింది. అది వంట సోడా అని గుర్తుపట్టాను. వంటసోడా ఆల్కలీ అంటే క్షారం. దానివల్ల ఆసిడ్ ప్రభావం తగ్గుతోంది. అందుకే దానిని పీలుస్తూ ఆసిడ్‌వున్న గాలినుంచి రక్షణ పొందసాగాడు జింగ్. పైపు పోవడంతో అతను ఊపిరాడక తన ఇంటికి పరిగెత్తుకుపోయాడు జింగ్, అంతేకాని షాక్‌వల్ల పిచ్చివాడైకాదు. అతను మంత్రిగారి మీటింగ్‌కి వచ్చింది కూడా మన రహస్యాలు తెలుసుకోడానికే. ఎయిర్‌ని పొల్యూట్ చేస్తోంది యాసిడ్ అని తెలియగానే దానికి విరుగుడుగా రెసిడెన్షియల్ పోర్షన్‌లోని వంట సోడా తీసుకుని నేనూ, సీనా జింగ్ ఉన్న చోటికి వెళ్లాం.

అక్కడ అతను మమ్మల్ని చూసి చంపబోయాడు. కాని అతన్ని ఉచ్చేసి అసలు రహస్యం కక్కించాను. ఈలోగా అతను చూడకుండా గాలిపోయే వాల్వ్‌ను బిగించేసాను. దాంతో ఆ గాజు గోళంలో ప్రెషర్ పెరిగిపోయి అది ప్రేలిపోయి జింగ్ ప్రాణం తీసింది.'' అంటూ ముగించాడు ప్రశాంత్.

